సజీవుల వర్గీకరణ

1. జీవుల్ని వాటి పోలికలు, తేడాల ఆధారంగా విభజించి క్రమ పద్ధతిలో అమర్చడాన్ని ఏమంటారు?

జ. వర్గీకరణం

2. వర్గీకరణ గురించి తెలిపే శాస్త్రాన్ని ఏమంటారు?

జ. వర్గీకరణ శాస్త్రం (Taxonomy)

3. జీవరాశులను గుర్తించి వర్గీకరించడానికి మొదట ఎవరు ప్రయత్నించారు?

జ. అరిస్టాటిల్ (క్రీ.పూ. 384–322)

4. ప్రత్యుత్పత్తి అవయవాల ఆధారంగా మొక్కలను వర్గీకరించిన శాస్త్రవేత్త?

జ. కెరోలస్ లిన్నేయస్

5. శరీర నిర్మాణంలో ఉన్న పోలికలు, వ్యత్యాసాల ఆధారంగా జంతువులను వర్గీకరించిన శాస్త్రవేత్త?

జ. కెరోలస్ లిన్నేయస్

6. మొక్కల వర్గీకరణకు ఆధారం?

జ. ప్రత్యుత్పత్తి అవయవాలు

7. దేని ఆధారంగా లిన్నేయస్ జంతువులను వర్గీకరించాడు?

జ. శరీర నిర్మాణంలో ఉన్న పోలికలు, వ్యత్యాసాల ఆధారంగా

8. క్రీ.శ. మొదటి శతాబ్దంలో ఏ భారతీయ వైద్యుడు 200 వృక్షాలు, జంతువులను వర్ణించాడు?

జ. చరకుడు

9. వర్గీకరణలో ప్రాథమిక పరిమాణానికి 'జాతి' అనే పదాన్ని మొదట ఉపయోగించిందెవరు?

జ. జాన్ రే

10. జాతిని రెండు పేర్లతో పిలిచే ప్రస్తుత విధానమైన 'ద్వినామకరణం' ఎవరు ప్రవేశపెట్టారు?

జ. కెరోలస్ లిన్నేయస్

11. వర్గీకరణ మీద లిన్నేయస్ రాసిన రెండు పుస్తకాలు ?

జ. 1) స్పీసీస్ ప్లాంటారం → వృక్షాలకు
2) సిస్టమా నేచురే → జంతువులకు

12. వర్గీకరణకు ప్రాథమిక పరిమాణం ఏది?

జ. జాతి

13. దగ్గరి పోలికలు కలిగి ఒకదానితో ఒకటి స్వేచ్ఛగా సంపర్కం జరుపుకునే సమూహం?

జ. జాతి

14. ద్వినామీకరణంలో ప్రతి జాతికి ఉండే పేర్లు?

జ. రెండు. 1) ప్రజాతి 2) జాతి

15. ద్వినామీకరణం పెద్ద అక్షరంతో మొదలయ్యే పేరు?

జ. ప్రజాతి పేరు

16. ద్వినామీకరణంలో పూర్తి పేరు ఏ భాషలో రాస్తారు?

జ. ఇటాలిక్స్

17. 'హుమో సెపియన్స్' అనే పేరు ఎవరికి వర్తిస్తుంది?

జ. మానవుడు

18. చాలా వరకు శాస్త్రీయ నామాలు ఏ భాషలో ఉంటాయి?

జ. గ్రీకు, లాటిన్

19. వర్గీకరణం దేనితో ప్రారంభమై ఆరోహణ క్రమంలో ఉంటుంది?

జ. జాతి

20. వర్గీకరణలో పై నుంచి కిందకు పోయేకొద్ది జీవుల మధ్య ఉండే పోలికలు ఎలా ఉంటాయి?

జ. ఎక్కువగా

21. వర్గీకరణలో కింద నుంచి పైకి పోయేకొద్ది జీవుల మధ్య పోలికలు ఎలా కన్పిస్తాయి?

జ. తక్కువగా

22. వేపచెట్టు శాస్త్రీయ నామం?

జ. అజాడిరక్ట ఇండికా

23. చింతచెట్టు శాస్త్రీయ నామం ?

జ. టేమరిండస్ ఇండికా (Tamarindus Indica)

24. మామిడిచెట్టు శాస్త్రీయ నామం?

జ. మాంజిఫెరా ఇండికా

25. వర్గీకరణ పద్ధతి రాయండి?

జ. రాజ్యం → వర్గం → తరగతి → క్రమం → కుటుంబం → ప్రజాతి → జాతి